ప్రజాశక్తి
తూర్పుగోదావరి
శనివారం
డిసెంబర్-29
2018
పేజీలు 12



మాట్లాడుతున్న ఉదయ భాస్కర్

# వ్యవస్థలో మార్పుతోనే నాణ్యమైన విద్య

## ఘనంగా జెఎన్‌టియుకె దశాబ్ది ఉత్సవం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వ్యవస్థలో మార్పు తీసుకురాగలిగితేనే నాణ్యమైన విద్యనందించడం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ పి.ఉదయభాస్కర్ అన్నారు. జెఎన్‌టియుకె ఆవిర్భవించి 10 ఏళ్లయిన సందర్భంగా శుక్రవారం స్థానిక అల్యూమినియం ఆడిటోరియంలో దశాబ్ది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ఉపకులపతి ప్రొఫెసర్ ఎం.రామలింగరాజు అధ్యక్షత వహించారు. సభలో ఉదయభాస్కర్ మాట్లాడుతూ తాను చదువుకుని ఉద్యోగం చేసిన యూనివర్సిటీ వేడుకలకు ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఇంజినీరింగ్ విద్యలో నాణ్యతను, పెంచేందుకు, నైపుణ్య శిక్షణపై గురి పెట్టాన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. అందువల్లే నేడు పోటీ గ్రూప్- 1 వంటి పోటీ పరీక్షల్లో, తెలుగును తప్పనిసరి చేశామన్నారు. సుమారు 85 శాతం మంది విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణంగా పనిచేసే నైపుణ్యం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీన్ని అధిగమించేందుకు అధ్యాపకుల తోడ్పాటుతో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రం వల్ల ఎన్నో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. విశ్వవిద్యాయాలు అభివృద్ధి చెందితేనే సమాజానికి ఉన్నతమైన లక్ష్యాలతో కూడిన విద్యార్థులను సమాజానికి అందించొచ్చన్నారు. పీజీ విద్యలో పరిశోధనకు, అండర్ గ్రాడ్యుయేట్‌లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేలా పాఠ్యప్రణాళికను రూపొందించామన్నారు. విశ్వవిద్యాయాన్ని అభివృద్ధి చేస్తూనే సమాంతరంగా అనుబంధ కళాశాలలను అభివృద్ధిపరిచేందుకు పాటుపడతామని తెలిపారు. ఎక్కువగా అధ్యాపక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, ప్రాపంచిక సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను తయారుచేసేలా వీరికి శిక్షణివ్వాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులు, అధ్యాపకుల ద్వారా కాకుండా. అంతర్జాలం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారని తెలిపారు. రానున్న పదేళ్లలో ఉద్యోగాలు పొందేలా కాకుండా వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణనివ్వాన్నారు.

ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు మాట్లాడుతూ ఇదే విశ్వవిద్యాయంలో విద్యార్థిగా, అధ్యాపకునిగా, డైరెక్టర్‌గా, ఉపకుపతిగా సేవలందించడం తన అదృష్టమన్నారు. మొట్టమొదటి ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం అప్పారావు హయాంలో యుజిసి నుంచి 12 బి స్టేటస్‌ను తీసుకురాగా, రెండో ఉపకులపతి ప్రొఫెసర్ జి.తులసీరాందాస్ హయాంలో జెఎన్‌టియు విజయనగరం కళాశాల ఏర్పాటు, జెఎన్‌టియుకెలో మౌలిక సదుపాయాలు, భవన నిర్మాణాలపై దృష్టిసారించారని తెలిపారు. మూడో ఉపకులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్.కుమార్ హయాంలో జెఎన్‌టియు నరసారావుపేట కళాశాల ఏర్పాటుతోపాటు ఇంక్యుబేషన్, రీసెర్చ్ ఇన్నోవేషన్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను అభివృద్ధిపరిచినట్లు చెప్పారు. ప్రస్తుతం తాను పరిసరాల పచ్చదనం, స్మార్ట్ క్యాంపస్, రీసెర్చ్ కల్చర్, స్టార్టప్స్, ఇంక్యుబేషన్,

వార్త 4లో

## వ్యవస్థలో మార్పుతోనే నాణ్యమైన విద్య

(మొదటి పేజీ తరువాయి)

పారదర్శక పరిపాలన, అనుబంధ కళాశాల్లో మౌలిక సదుపాయాల పెంపు, రీసెర్చ్ సెంటర్లను నెకొల్పేలా కృషి చేస్తానన్నారు.

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ జెఎన్‌టియుకె విద్యార్థులు ఎందరో ఉన్నతమైన స్థానాల్లో ఉంటూ దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారన్నారు. ప్రస్తుతం విదేశీ విశ్వవిద్యాయాలతో అనుసంధానమవుతూ నూతన కోర్సును ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గ్లోబల్ మార్కెటింగ్‌కు అనుగుణంగా ఆర్ 19 పాఠ్య ప్రణాళికను త్వరలో రూపొందిస్తామన్నారు. 90 శాతం విద్యార్థులు ఆన్ క్యాంపస్‌లో ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారని తెలిపారు. అనంతరం జెఎన్‌టియుకె విజయాలతో కూడిన సంచికను సీడీ రూపంలో విడుదల చేశారు. ఈసందర్భంగా పలువురిని సత్కరించారు. టెక్నో ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను ముఖ్య అతిథులు సందర్శించి అభినందించారు.

మధ్యాహ్నం జరిగిన ప్లీనరీ సెషన్స్‌లో మాజీ ఉపకుపతులు, విద్యావేత్తలు, ఐఐటి, ఎన్ఐటి మాజీ ప్రొఫెసర్, నిపుణులు పాల్గొని అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించి తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు అందించారు. అనంతరం సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. పలు అంశాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ వేడుకకు మాజీ ఉపకులపతులు అల్లం అప్పారావు, విఎస్ఎస్.కుమార్, రెక్టార్ ప్రొ.ఐ.శాంతిప్రభ, ఒఎస్‌డి ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్, యూనివర్సిటీ అధికారులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్, విద్యార్థులు హాజరయ్యారు.